## ఉచిత వైద్యశిబిరం

కాచిగూడ, జనవరి 3 : హర్రాస్‌పెంట ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అంబర్‌పేట శ్మశానవాటిక ప్రబంధక కమిటీ చైర్మన్ ఎస్.గోపాల్‌రావు తెలిపారు. బుధవారం నింబోలిఅడ్డాలో విలేకరులతో మాట్లాడుతూ బీపీ, షుగర్, జనరల్ పరీక్షలు చేసి అనుభవజ్ఞులైన డాక్టర్ల పర్యవేక్షణలో సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. శిబిరం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, 99853 34207లో సంప్రదించాలని కోరారు.

## శుభాకాంక్షలు



తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా పంచాయతీశాఖ మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు తెలిపారు. సీతక్క మొదటి సారి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయ్‌కుమార్ గౌడ్ సన్మానించారు. - చిక్కడపల్లి, జనవరి 3



బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్. రాజేశ్ బుధవారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రామగిరి హరిబాబు, జి. శివకుమార్ పాల్గొన్నారు. - కవాడిగూడ, జనవరి 3

# సావిత్రీబాయి పూలే సేవలు అజరామరం



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు

చిక్కడపల్లి, జనవరి 3 : సామాజిక ఉద్యమ ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే సేవలు చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచి పోతాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణ జన జాగృతి ఆధ్వర్యంలో బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు విశిష్ట పురస్కారాలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, మాజీ ఎంపీ వి.హన్మంత రావు విచ్చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి, మహిళా ప్రతినిధులు నాగపరిమళ, ఉషశ్రీ గౌడ్, పల్లవి, పద్మవతి,ఐలయ్య, ఎ.రమేశ్, పాతకోట రమేశ్, సుధాకర్ పాల్గొన్నారు.

### సావిత్రీబాయి పూలే జయంతి

బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో బుధవారం వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ సావిత్రీ బాయి పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సావిత్రి బాయి పూలే చిత్రపటానికి అధ్యక్షుడు రూపుల వివేక్, ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ స్వామి గౌడ్ పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కోశాధికారి సరిగిరి కిరణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పి.రాజులు, బీఆర్ఎస్ నాయకులు ఆర్.జయదేవ్, వాకర్లు



వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ఆధ్వర్యంలో..

### గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే

సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా గాంధీనగర్‌లో ఓబీసీ మోర్చా డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ ఎ.పావని వినయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ యువ నాయకులు వినయ్‌కుమార్, నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్, ఉమేశ్, నర్సింగ్ రావు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి



గీత కార్మికుల హామీలను అమలు చేయాలని గౌడ, కల్లుగీత రాష్ట్ర నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, గౌడ, కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్, గోప రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డక్టార్ బండి సాయన్న క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎం.వి .రమణ, బెల్లకొండ వెంకటేశ్వర్లు, వివిధ సంఘాల నాయకులు అయిలి వెంకన్న గౌడ్, యెలకట్టె విజయ్‌కుమార్ గౌడ్, వంగ రాములు గౌడ్, అబ్బగాని భిక్షం, సుధాకర్ గౌడ్, లింగం గౌడ్, ప్రభాకర్ పాల్గొన్నారు. - చిక్కడపల్లి, జనవరి 3

## అవసరాలకు అనుగుణంగా..



భవిష్యత్ తరాల అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ పైపులైన్లను ప్రక్షాళన చేస్తూ శాశ్వత పరిష్కారం కల్పిస్తున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. బుధవారం గోల్నాక డివిజన్ శాంతినగర్‌లో రూ.12లక్షల అంచనా వ్యయంతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న పైపులైన్ పనులను కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు మోయిన్, ఖాదర్ షరీఫ్, ఠాగూర్, నర్సింగ్ యాదవ్, ఆర్‌కే బాబు, మల్లేశ్‌గౌడ్, నర్సింగ్‌యాదవ్, యూసుఫ్, అరవింద్, సురేశ్ గౌడ్, గోపాల్, దేవేందర్ పాల్గొన్నారు. - గోల్నాక, జనవరి 3

## సాంకేతికంగా రాణించాలి



చదువుతో పాటు సాంకేతికంగా రాణించాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా 700 పాఠశాలలను ఏర్పాటు చేసింది. హైదరాబాద్ తిలక్‌నగర్‌లోని మోడల్ హైస్కూల్‌లో సైన్స్ వర్క్ షాప్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ ఆవుల పద్మతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన 3డీ ప్రింటర్, టెలిస్కోప్, పార్కింగ్ సెన్సార్, ఆటోమేటిక్ టోల్ గేట్, డ్రోన్, స్మార్ట్ డస్ట్‌బిన్లను ఎమ్మెల్యే వీక్షించారు. - అంబర్‌పేట, జనవరి 3

## వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



రంగానగర్‌లో భోలక్‌పూర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, వై.హర్షవర్ధన్ ఆధ్వర్యంలో బుధవారం 28వ అయ్యప్ప మహా పడిపూజను వినయ్ స్వామిచే వైభవంగా నిర్వహించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నాయకుడు ముఠా జైసింహా, కవాడిగూడ కార్పొరేటర్ గోడ్చల రచనశ్రీ హాజరయ్యారు. పూజల అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, కృష్ణస్వామి, దీన్ దయాల్ రెడ్డి, ఉమాకాంత్ ముదిరాజ్, శంకర్ గౌడ్, వెంకటేశ్, మల్లేశ్, యాదయ్య, పోచయ్య పాల్గొన్నారు. - కవాడిగూడ, జనవరి 3



వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆర్య వైశ్య హాస్టల్ ట్రస్ట్ చైర్మన్ గంజి రాజమౌళి గుప్త ఆవిష్కరించారు. వాసవి సేవా సమితి అధ్యక్షుడు వాడకట్టు రాజు, కన్వీనర్ రాజశేఖర్‌గుప్త, ప్రధాన కార్యదర్శి చల్లా శివ కుమార్, బుక్కా రమేశ్, గంజి శ్రీనివాస్, నేతి సత్యనారాయణ, రఘురాములు, కూర యాదగిరి, సత్యవర్ధన్, రామనాథం, చల్లా అజయ్ పాల్గొన్నారు. - ముషీరాబాద్, జనవరి 3

## ఉద్యోగ ఖాళీలు భర్తీచేయాలి



మాట్లాడుతున్న జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్‌గౌడ్

కాచిగూడ, జనవరి 3: కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం నింబోలిఅడ్డా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించడం ద్వారా నిరుద్యోగుల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. బీసీల డిమాండ్లను నెరవేర్చాలని, తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా కులాల వారీగా జనాభా లెక్కలు తీసి, బీసీ రిజర్వేషన్ల పెంపునకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో భూషణ్‌భాస్కర్, ప్రశాంత్ నిమ్కర్, ప్రదీప్ గౌడ్, కిశోర్‌గౌడ్ పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల కోసమే జాప్యం



ముషీరాబాద్, జనవరి 3 : పార్లమెంటు ఎన్నికల కోసమే ఆరు గ్యారంటీల అమలులో జాప్యం జరుగుతున్నదని బీఆర్ఎస్ గ్రేటర్ నాయకుడు ఎం.ఎన్. శ్రీనివాసరావు ఆరోపించారు. హామీల అమలుకు నిధులు ఎక్కడి నుంచి తీసుకువస్తారో చెప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుదారి పట్టిస్తున్నదని మండిపడ్డారు. లక్షలాదిగా వస్తున్న దరఖాస్తులను పరిశీలించి అర్హులను ఎంపిక ఎలా చేస్తారోనని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉందంటున్న ప్రభుత్వం, ప్రణాళిక లేకుండా ప్రకటించిన పథకాలను నిధులు ఎక్కడి నుంచి సమకూరుస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.



బాగ్అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డి బుధవారం శ్రీనివాసనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన అభయహస్తం కేంద్రాన్ని సందర్శించి దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. ప్రజలకు దరఖాస్తులను అందజేసి, వారికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. - అంబర్‌పేట, జనవరి 3

## శుభకార్యాలకు అనుమతివ్వాలి



డీఎంసీ తిప్పర్తి యాదయ్యకు వినతిపత్రం ఇస్తున్న ఎస్సార్టీ, టీఆర్టీ కాలనీ సొసైటీ సభ్యుడు మల్లేశ్

చిక్కడపల్లి, జనవరి 3 : గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో శుభకార్యాలు జరుపుకునేందుకు అనుమతి ఇవ్వాలని ఎస్సార్టీ, టీఆర్టీ కాలనీ సొసైటీ సభ్యులు బుధవారం జీహెచ్ఎంసీ సర్కిల్-15 డీఎంసీ తిప్పర్తి యాదయ్యను కోరారు. సొసైటీ సభ్యుడు నర్సెట్ట మల్లేశ్, రత్నసాయి చంద్, మారిశెట్టి నర్సింగ్, సురేందర్ మాట్లాడుతూ.. కమ్యూనిటీ హాల్‌లో ముషీరాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన బతుకమ్మ చీరలు, ఇతర వస్తువులు పెట్టడంతో అనుమతి ఇవ్వడంలేదన్నారు. హాల్ ప్రాంగణంలో చెత్తాచెదారం తొలగించాలని విన్నవించారు. కార్యక్రమంలో బాబ్జీ, జగదీశ్‌బాబు, దినేశ్, సాయిలు, కృష్ణ, బాబు రావు, కమర్, శ్రీను, నగేశ్ పాల్గొన్నారు.